అనాథకు అంత్యక్రియలు నిర్వహించిన మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్

యాడికి, నవంబర్ 12 (అనంత ప్రభ)

యాడికి మండలము పుప్పాల గ్రామానికి చెందిన ఆచారి అంత్యక్రియలను మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ సభ్యులు నిర్వహించారు. గత 25 సంవత్సరాలుగా ఆచారి గ్రామంలో ఒంటరిగానే జీవిస్తూ వచ్చాడు. వ్యక్తిగత విభేదాల కారణంగా భార్యతో విడిపోయి ఒంటరిగా జీవనం సాగించిన ఆయన ఆరోగ్యం క్షీణించి మంగళవారం మృతిచెందాడు. మృతి విషయం తెలుసుకున్న గ్రామ-స్తులు మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు చందగాని ధ్రువ నారాయణ నేతృత్వంలో సభ్యులు పుప్పాల గ్రామానికి చేరుకుని అంత్యక్రియల కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఆచారికి సన్నిహిత బంధువులు ఎవరూ లేకపోవడంతో ఫౌండేషన్ సభ్యులు ఆపద్బాంధవులుగా ముందుకు వచ్చి అంత్యక్రియలను నిర్వర్తించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఫౌండేషన్ సభ్యుల సేవాభావాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో చందగాని ధ్రువ నారాయణ, చింతా నరసింహ, బోయ అశోక్, కావలి సుధాకర్ (వెంకటాంపల్లి) తదితరులు పాల్గొన్నారు.

మట్కా నిర్వహిస్తున్న సుధాకర్ అరెస్ట్

కంబదూరు, నవంబర్ 12 (అనంత ప్రభ)

కంబదురు మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని. వై. సి. పల్లి గ్రామానికి చెందిన సుధాకర్ అనునతడు మట్కా నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు , ఆ గ్రామానికి వెళ్లి విచారించగా , వాస్తవమని తెలిశాక తన సిబ్బంది తో కలసి దాడులు చేపట్టామని స్థానిక ఎస్ఐ లోకేష్ బుధవారం మీడియాకు తెలిపారు. అతని వద్ద నుండి మట్కా కు వినియోగిస్తున్న మొబైల్ తో పాటు నగదు ముప్పై ఆరు వేల నూటాయాభై రూపాయల నగదును స్వాధీన్పర్చుకున్నామని ఆయన చెప్పారు.పోలీస్ ఉన్నతాధికారుల ఉతర్వుల మేరకు మండల వ్యాప్తంగా విస్తృత దాడులను ముమ్మరం చేస్తున్నామని అన్నారు.ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా వ్యవహరించినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన సహించే ప్రసక్తే లేదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.కరువు ప్రాంతమైన ఈ మండలంలో జూదానికి బానిస అయి కుటుంబాలను ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేయవద్దని ఆయన యువతకు ,నిర్వాహకులకు సూచిస్తున్నారు.మార్పు రాని ఎడల రౌడీ షీటర్ కింద కేసులను బనాయిస్తామని ఆయన తెలియజేశారు.మండల వ్యాప్తంగా ఇంకా ఎక్కడైనా సరే రహస్యంగా పేకాట,మట్కాబెట్టింగ్ ఆడుతున్నట్లు తెలిస్తే 9490108374 అనే నెంబర్ కు సమాచారాన్ని చేరవేయాలని ఆయన మండల ప్రజలను కోరారు..సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు

కుష్టు వ్యాధి నిర్ధారణ కోసం ఈ నెల 17 వ తేదీ నుండి 30 వరకు ఇంటింటి సర్వే.

అనంతపురం, నవంబర్ 12 (అనంత ప్రభ)

జిల్లాలో కుష్టు వ్యాధిపై ఉన్న అపోహల గురించి ప్రజలకు అవగాహన కల్పించి. కుష్ఠు వ్యాధి సోకినా ప్రతి వ్యక్తిని గుర్తించి చికిత్సలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నది అని అందులో భాగంగా జిల్లాలో ఈ నెల 17 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా వైద్య సిబ్బంది ప్రతి ఇంటినీ సందర్శించి కుష్టు వ్యాధి సోకిన వారిని గుర్తించడం జరుగుతుందని అలాగే ప్రజలకు అవగాహన కల్పించడం కూడా జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా

జిల్లా వైద్య అధికారి డాక్టర్ ఈ బి దేవి తన ఛాంబర్లో పై కార్యక్రమం కు సంబంధించిన బ్యానర్సను మరియు కరపత్రాలను ప్రోగ్రామ్ అధికారులు మరియు విన్నర్ వీల్స్ ,వారితో కలిపి విడుదల చేయడం జరిగింది.ఇదే కార్యక్రమంలో

కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం పై ప్రోగ్రాము అధికారులు అందరికి తగు ఆదేశాలు జారీ చేశారు

ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కుష్టు మరియు టీ బి ,ఎయిడ్స్ నియంత్రణ అధికారి డా బి జయలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో నవంబర్ 17వ తేదీ నుండి 30 వ తేదీ వరకు 14 రోజులు పాటు జరిగే కార్యక్రమం లో వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి సర్వే చేపట్టాలన్నారు. సర్వేలో కుష్టి వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వైద్య సౌకర్యాలు అందించాలన్నారు. కుష్టు వ్యాధి లక్షణాలను ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స అందిస్తే అంగ వైకల్యం రాకుండా నివారించవచ్చును. జిల్లాలోని ప్రతి వ్యక్తి ని కుష్ఠు వ్యాధి పరీక్షలు చేయాలని ఆమె సిబ్బందిని కోరారు అలాగే జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పిల్లలకు వైద్య పరీక్షలు చేయాలన్నారు.సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయించాలని %ణతీ%.జయలక్ష్మి అన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించే కార్యక్రమంపై విస్తృతంగా ప్రచారం చేయాలని సిబ్బందిని ఆమె కోరారు

భూ రీ సర్వేలో తప్పులు దొర్లిన ఎల్ పి ఎం లపై గ్రామసభ

- నాటి భూ సర్వేలో జరిగిన తప్పుల నేడు క్రమబద్ధీకరణ
- జాయింట్ ఎల్ పి ఎం పేర్లు, తప్పుల సవరణ
- రీ సర్వే రికార్డులను పరిశీలిస్తున్న తహశీల్దారు

కూడేరు, నవంబర్ 12 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని భూ రీ సర్వే జరిగిన గ్రామాలలో గతంలో జరిగిన రీ సర్వే కు సంబంధించిన జాయింట్ ఎల్ పి ఎం (సర్వే నంబర్లు) పేరు తప్పులు, సవరణలు క్రమబద్ధీకరణ చేయడానికి రికార్డులలోని ఖచ్చితమైన సమగ్ర సమాచారాన్ని నిస్పిప్తం చేయడానికి రెవెన్యూ అధికారులు రికార్డులను పరిశీలించారు. జాయింట్ ఎల్ పి ఎం నెంబర్లను తప్పుల సవరణపై తిమ్మాపురం, చోళ సముద్రం, జయపురం గ్రామాలలో బుధవారం రోజున రీ సర్వే డిప్యూటీ తహశీల్దారు ప్రసాద్ ఆయా గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి రీ సర్వేలో రైతులకున్న ఉన్న సందేహాలు అపోహలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు మహబూబ్ బాషా, రీ సర్వే డిప్యూటీ తహశీల్దారు ప్రసాద్, మండల సర్వేయర్ అయోష సిద్ధికి, వీఆర్వో లింగారెడ్డి, విలేజ్ సర్వేరు జయసింహ రైతులు పాల్గొన్నారు

సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారు

యాడికి, నవంబర్ 12 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలల అంశంపై వైసీపీ నాయకులు చేపట్టిన నిరసన కార్యక్రమం వారి అవివేకానికి నిదర్శనమని యాడికి టీడీపీ మండల కన్వీనర్ గొర్తి రుద్రమనాయుడు తీవ్రంగా విమర్శించారు. బుధవారం యాడికి మండల కేంద్రంలో వైసీపీ కార్యకర్తలు చేసిన నిరసనపై స్పందించిన రుద్రమనాయుడు మాట్లాడుతూ అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వమైనా పరిపాలనా సౌలభ్యం కోసం ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రాజెక్టులు చేపట్టడం సాధారణం అని అన్నారు. గత ప్రభుత్వంలోనూ వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి షిప్‌యార్డ్ వంటి పెద్ద ప్రాజెక్టులను ప్రైవేటు రంగానికి అప్పగించిన విషయాన్ని గుర్తుచేశారు. గత ప్రభుత్వ కాలంలో ప్రకటించిన 19 మెడికల్ కాలేజీలలో కేవలం ఐదు మాత్రమే పూర్తి చేశారని, మిగతా కాలేజీలు నిర్మించకపోయిన, వారు ఇప్పుడు టిడిపి ప్రభుత్వంపై విమర్శలు చేయడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. ఆ విధంగా చూసుకుంటే అమరావతి రాజధానిలో కట్టడాలు ఎందుకు పూర్తి చేయలేదని వైసీపీ సమాధానం చెప్పాలి అని ప్రశ్నించారు. 11 సీట్లతో పరిమితమైన వైసీపీ తమ ఉనికిని కాపాడుకోవడానికే ఇలాంటి కార్యక్రమాలు చేపడుతోందని ఆయన అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని, వైసీపీ నాయకుల ఆరోపణలను ప్రజలు పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని రుద్రమనాయుడు తెలిపారు

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమ నిరసన ర్యాలీ

అనంతపురం, నవంబర్ 12 (అనంత ప్రభ)

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వై.యస్.ఆర్.సి.పి. జిల్లా అధ్యక్షులు శ్రీ అనంత వెంకట రామి రెడ్డి గారి ఆధ్వర్యంలో స్థానిక ఆర్ట్స్ కాళాశాల నుండి ఆర్.డి.ఓ. కార్యాలయం వరకు నిర్వహించిన "ప్రజా ఉద్యమ%శీ%" నిరసన ర్యాలీ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ శ్రీ వై.యస్. జగన్ మోహన్ రెడ్డి గారు గత ప్రభుత్వంలో వైద్య విద్య అందరికీ అందుబాటులో ఉండాలని కొత్తగా 17 మెడికల్ కాలేజీలు మంజూరు చేశారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేయడం, వైద్య విద్య చదువుకోవాలని ఆశించే విద్యార్థుల కలలపై, వారి భవిష్యత్తుపై నీళ్ళు చల్లడమే అని, ప్రభుత్వం వెంటనే ఈ ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యం.యల్.సి. శ్రీమతి మంగమ్మ గారు, వై.యస్.ఆర్.సి.పి. సీనియర్ నాయకులు అనంత చంద్రా రెడ్డి గారు, నగర పాలక సంస్థ మే-యరు, డిప్యూటి మేయరు %డ% కార్పోరేటర్లు, వైసీపీ వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, వైసీపీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్. టి. కమిషన్ మెంబెర్ కు ఘనంగా సన్మానం

అనంతపురం, నవంబర్ 12 (అనంత ప్రభ)

అనంతపురం అనంతపురం ఆర్ అండ్ బిగెస్ట్ హౌస్ నందు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ పి. వెంకటప్ప కు ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వ-రయ్య

అనంతపురం జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలెం నారాయణస్వామి ప్రజానాట్యమండలి కార్యదర్శి చంద్ర నాయక్. మల్లికార్జున. రమణయ్య. రాజేష్. రాజారెడ్డి. గోపాల్. రామకృష్ణ.

వీరితోపాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి పాల్గొని ఎస్టీ కమిషన్ మెంబర్ వెంకటప్ప కు ఘనంగా సత్కరించారు ఈశ్వరయ్య మాట్లాడుతూ వెంకటప్ప విద్యార్థి దశ నుండే అనేకమైన పోరాటాల్లో చురుకుగా పాల్గొని లోకేష్ చేపట్టిన యువ్వగలం పాదయాత్రలో చురుకుగా ప్రారంభం నుండి పాదయాత్ర ముగిసే వరకు క్రియాశీలకంగా పాదయాత్రలో పాల్గొనడం విద్యార్థుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసి కేసులు కూడా భయపడకుండా కష్టపడి పని చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ కమిషన్ మెంబర్గా ఇవ్వడం చాలా సంతోషం ఆనాడు నేను ఎమ్మెల్సీగా పోటీ చేసినప్పుడు నా విజయం కోసం బాగా కష్టపడిన వ్యక్తి బడుగు బలహీనవర్గాల నాయకుడు వెంకటప్ప అని కొనియాడారు

పి పి పి విధానాన్ని రద్దు చేసేంతవరకు వైయస్సార్సీపి పోరాటం చేస్తూనే ఉంటుంది.

ఆదోని, నవంబర్ 12 (అనంత ప్రభ)

మాజీఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు మరియు విద్యార్థులకు అన్యాయం జరగకూడదని కూటమి ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ఏర్పడిన ప్రభుత్వం ప్రజలనే బాధించే విధానాలు తీసుకోవడం చాలా దురదృష్టకరం అన్నారు పి పి పి విధానాన్ని అమలు చేస్తూ విద్యను ప్రైవేట్ చేతుల్లోకి నెట్టు వేస్తున్న కూడమి ప్రభుత్వం పేదల మరియు మధ్యతరగతి కుటుంబాల కలలను నాశనం చేస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రజల పన్నుతో నిర్మించిన ప్రభుత్వ పాఠశాల కళాశాల ప్రైవేటు వ్యక్తుల చేతికి అప్పగించడం అంటే ప్రజా సంపదను అమ్మడం లాంటిదే అని ఆయన ఘాటుగా విమర్శించారు. అలాగే ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ విద్య అనేది మానవ హక్కు అది కేవలం ధనవంతులకే పరిమితం కాకూడదు పేద విద్యార్థులు చదివి ఎదగాలన్న ఆశతో ఉన్నారు కానీ కూటమి ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయాలు వారి కళలను బూడిద చేస్తున్నాయి దీని క్షమించరాని తప్పు అన్నారు అలాగే ఆయన హెచ్చరిస్తూ ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా విద్యార్థుల ఆశలపై గాయపడే విధంగా పాలన చేసే ప్రజలు ఇక సహించరు. విద్యార్థుల కన్నీళ్లు ఎవరిని వదిలిపెట్టవు వెంటనే పి పి పి రద్దుచేసి ప్రజా విద్య వ్యవస్థను కాపాడే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైయస్సార్సీపి స్టేట్ జాయింట్ సెక్రటరీ కౌన్సిలర్ ఫయాజ్ అహ్మద్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఉద్దేశించి మీరు ప్రజల కోసం పనిచేయాలా? లేక కార్పొరేట్ ల కోసం పాలన చేయాలా? అని నిలదీశారు పేదలకు న్యాయం చేయడం విద్యార్థుల భవిష్యత్తు భద్రం చేయడం మీ ప్రధాన బాధ్యత దాని విమర్శించి ప్రభుత్వం ప్రజల చరిత్రలో నిలబడదు అని ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రకాంత్ రెడ్డి వైఎస్ఆర్సిపి స్టేట్ జాయింట్ సెక్రెటరీ కౌన్సిలర్ ఫయాజ్ అహ్మద్ రామలింగేశ్వర యాదవ్ ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు పులిందర ఏసోబు, పట్టణ ప్రచార అధ్యక్షుడు పరిగెల నారాయణ ఎస్టి సెల్ టౌన్ అధ్యక్షుడు రమేష్, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా వై విశ్వేశ్వర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

ఉరవకొండ, నవంబర్ 12 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గ కేంద్రంలోని పార్క్ ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుండి యమ్. ఆర్. ఓ.కార్యాలయం వరకు భారీ ర్యాలీగా వెళ్లి వినతిపత్రం అందజేసిన ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త మాజీ శా-ససభ్యులు వై విశ్వేశ్వర్ రెడ్డి మరియు నియోజకవర్గం వర్గం ప్రజలు విద్యార్థులు మరియు వారికుటుంబ సభ్యులు కూడా ఈ ర్యాలీలో భారీగా పాల్గొన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులుపాలుగోన్నారు.

గడ్డా ఫక్రుద్దీన్ టిడిపి ఎ పి రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి

ఆదోని, నవంబర్ 12 (అనంత ప్రభ)

గుంతకల్లు మైనారిటీ పరిశీలకుడు బుధవారం విలేకరులు సమావేశంలో మాట్లాడినారు ఇచ్చిన హామీ అమలు పరుస్తూ మాట నిలబడించుకున్నారు 12నెలల ఇమామ్ %డ% మౌజ్జన్ గౌరవ వేతనాల కొరకు తొంబై కోట్ల రూపాయలు విడుదల చేస్తూ జిఓ ఇవ్వటం జరిగింది రాష్ట్రంలోని ఇమామ్, మౌజన్‌లకు గౌరవ వేతనాలను విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి రాష్ట్ర మైనారిటీ నాయకుడు గడ్డా ఫక్రుద్దీన్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముస్లిం మత పెద్దలకు గౌరవ వేతనాలు అందించడం ద్వారా ప్రభుత్వం మైనారిటీల సంక్షేమంపై తన నిబద్ధతను మరోసారి నిరూపించింది అన్నారు.

ఇమామ్, మౌజన్‌ల సేవలను గుర్తించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి అంకితభావానికి గడ్డా ఫక్రుద్దీన్ అభినందనలు హృదయపూర్వక ధన్యవాదాలు మైనారిటీ వర్గాల తరఫున ధన్యవాదాలు తెలిపారు

థాంక్యూ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ విద్యార్థినీ విద్యార్థులు

శింగనమల, నవంబర్ 12 (అనంత ప్రభ)

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాల చదువుకునే

విద్యార్థిని విద్యార్థులకు అప్పర్ కొరకు ఆధార్ కార్డులో పేరు %డ% డేట్ అఫ్ బర్త్ మార్పులకు ఆధార్ సెంటర్ ను జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఏర్పాటు చేయడంతో విద్యార్థినీ విద్యార్థులతో పాటు పిల్లల తల్లిదండ్రులు కూడా ఆధార్ కొరకు ఇబ్బందులు పడకుండా ఇక్కడ ఏర్పాటు చేయడంపై ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఎంపీడీవో, భాస్కర్ రాయల్.మరియు అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలులి తెలియజేశారు

జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు

పుట్టపర్తి, నవంబర్ 12 (అనంత ప్రభ)

జిల్లా వ్యాప్తంగా బుధవారం సాయంత్రం పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. జిల్లాలో ప్రజల భద్రత, రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ప్రతి రోజు సాయంత్రం జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్ లు చేపట్టారు. ప్రధానంగా రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన చేశారు. హెల్మెట్ , సీట్ బెల్టు ధరించాలని, డ్రంకన్ డ్రైవింగ్ లకు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసులు పలు జాగ్రత్తలు సూచనలు చేశారు.